## కృతి సమర్పణము

శ్రీకరుణారససాంద్రా
లోకతరంగముల సాధులోకమ్ముఁ గాచెల్
లేకయ యనయమ్మును మనుచు
నేకేశుఁడు కృష్ణకవికి నిడు శ్రేయమ్ముల్.

గరగర యాచు స్వీయజసకాండ మఖండము మోద మాత్మలం
బెరయఁగ మేలికీరుతులపేరిటివెన్నెలనిగ్గులం దెసల్
వరుసన నింపి మూఁడవుకోల మ్మను మేల్రతనాలపంటఁ జం
దురుమురిపెమ్మ నోముకొన నూల్కొని పుట్టితి కృష్ణసాహ్వయా!

నాల మతిలోకవిభవకలాలసితత
రత్వదమలగుణగణవర్ణనవిధా వి
యత్త్వక్షాత్రగవీస్ఫూర్తి రతులితశుభ
కీర్తిధారేయ నాలము కృష్ణరాయ !

లుఁ గలట్టుల్ కృతకర్మకృష్టి సఖులాలుం బిడ్డలుం బొందుచుం
ద్రుమ కనద్యోగవియోగముల్ ధనము దద్రూపంబ యేకేశ్వరా!

జలజాతాక్షులమూపుతూపులగమిఁ సంవిద్ధమై తద్ద చి
లులు వోవఁ నిజధైర్యకంచుకము గోడుం గుడ్వఁగా నొంచు ని
చ్చలు నవ్వారిపదార్చనాభిరతి నష్టభ్రష్టులై కూలుచు
ర్త్యులకుం దారక మెన్న నీదుభజన మ్మొక్కండ యేకేశ్వరా!

వ్రతముల్ వేనకు వే లొనర్చి క్రతుచర్యాకృష్టి వార్యాదృతిం
గ్రతుభుక్శ్రేణికి విందు వెట్టి, సుతపోరక్తిఁ మెయిఁ నొంచి యే
గతిఁ దా నొందఁగఁ బోసుభూరిఫలముం గాంచుఁ నరుం డొక్క మా
రతినిష్ఠఁ భవదీయరూపము మదిఁ ధ్యానించి యేకేశ్వరా!

నినుఁ జిత్తమ్మున నమ్మి, వాక్కరణముల్ నీకూర్చు దాస్యమ్మునఁ
వినియోగించి, ప్రణష్టదుష్టములకృష్టిఁ యోగదగ్ధాంగుఁడై
తనరం బంజరముక్తమా పులుఁగుచందం బూర్ధ్వగామిత్వపా
వనుఁడై వాఁ డపునర్జనిప్రదము నీప్రాఁ పొందు నేకేశ్వరా!

సిసువుం జెక్కిలి మీటుచుఁ జనని చఁ జేపారఁ ద్రావించుచో
ప్పిసఁగఁ నిగ్రహరూపమాకరుణఁ బాలింపఁ వ్రతం బూన నీ
వు సతంబుఁ, జడు లీ నరుల్ మహీరుహాంబుం గొట్టి పైవేసికొం
చసమానంబు భవాబ్ధి మున్గఁ జనువా రస్త్రర్థి నేకేశ్వరా!

అటు పోటును లేని పోటుబంటుతనాన
విరహులపై దాడి వెడలి యొడలు

పిండియిడుదురంతవసంతవేళ సుమిత
శుభలతాశ్లేషపులకితచూతజాత
మైనబృందావనమున ననంగదేవు
కొలుపునన్ సాంగనుండు వాండు కుదిరినాండు.

అరవిరిమల్లెపూగుములయుచ్ఛ్వపుప్పొడిజల్లులన్ వనాం
తరములు వాసితమ్ములు వొనర్చుచుఁ గేతకగంధబంధుతా
స్థిరతరగంధవాహ మిటు చిత్తము నేర్వఁ గడంగె బేసివి
ద్గోరయుసురట్లు వెడ్డవిలి; లోకము గోయదె తత్ప్రతిక్రియన్!

అలివేణీ! మధుగంధలుబ్ధమధుపవ్యాధూతచూతాంకుర
ప్రపలత్కోకిలకాకలీకలరవాఽఽరంభోత్థతీక్ష్ణజ్వర
మ్ములు నా ళ్ళియయ్యవి బాటసాళ్ల గడుపం బూన్వారు ధ్యాఃషుణా
స్త్రలతాంగీపరిరంభసంభృతమహోత్సాహంబులై నెట్టటో:

అనుచున్ నెచ్చెలి యూపెఁ గొంచుఁ జని బృందారణ్యమధ్యంబునం
దను వౌ నొక్కఁడు మావిమ్రానిదరిఁ బంచాస్త్రాస్త్రముల్ మేలిజ
వ్వనులన్ వేవురఁ గూడి ప్రౌఢిమెయి దివ్యక్రీడలం దేలి తె
ప్పన నోలాడుముకుందుఁ జూపు చను నీఫకిన్ రస మ్మొలకఁగాన్.

ముదితా ! కాఱుమొయిళ్ళం
బడ పడ మనుమేలి మేనివానికవుంగి
టఁ దనరు పైదలియెద యద
వదనై విరహాగ్ని వ్రయ్యవ్రయ్యల యవునే ?

ఎపుడుం బుచ్చదు నిట్టూ
ర్పు పదార్వన్నెపసిఁడితులఁ బొలుచువలువఁ దా
లుపు కటివేలుపుమేల్నె
య్యపుసిరి గలచెలి చెలువెడ నాఁడిఁ బడుచుల్.

పడదు ప్రిదిలి బీటెత్తిన
యెడఁద విరహదహనమున సహీనము సుజ నె
న్నఁ డఖిలలోకజనమ్ముల
నడుమఁ దరుణుఁ డతనిఁ గవయు నలినాక్షి సఖీ !

అచ్చపలనేత్ర యిమ్మెయిఁ
బుచ్చి యొకరవంత యూసు మున్మరమా న
మ్మచ్చెముసిడెమ్ముదొరవెత
నొచ్చి కదుర్ మలయపవను నూల్కొని తెగడెన్.

అలరులవింటితుంటరికి నంటిననేస్తివి నీవు చందనా
నిల ! విడనాడుమయ్య మది నెక్కొన నక్కటికమ్ము వామతా

గీ

